28 నుంచి లీడర్‌షిప్‌పై సదస్సు

సాక్షి, సిటీబ్యూరో: నగరానికి చెందిన పాఠశాలల లీడర్స్, శిక్షకులు మరింతగా నాయకత్వ నైపుణ్యాన్ని అందుకునేలా మిచిగన్‌కు చెందిన మిచిగన్ మార్షల్ ఫ్యామిలీ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ విద్యా సంస్థ గ్లోబ్ స్టార్ కన్సల్టింగ్ సర్వీసెస్‌తో కలిసి లీడర్‌షిప్ సదస్సును నిర్వహించనుంది. ఈ నెల 28 నుంచి దేశవ్యాప్తంగా ముంబై, ఢిల్లీ సహా పలు నగరాల్లో ఈ సదస్సు నిర్వహిస్తున్నామని నిర్వాహక సంస్థ ప్రతినిధులు ఓ సమావేశంలో తెలిపారు. దీనిలో పాఠశాల లీడర్లు, శిక్షకులకు శిక్షణ లభిస్తుందని, ఆసక్తి కలిగిన వారు https://globestarcs.com/ummarsal-globestar-education-summit-2024 దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

కార్మికుల సంక్షేమానికి కృషిచేస్తా



మర్రి రాజశేఖర్‌రెడ్డితో మల్లాపూర్ బీఆర్‌టీయూ కార్మిక నేతలు

మల్లాపూర్: కార్మికుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్‌కు చెందిన బీఆర్‌టీయూ కార్మిక నేతలు ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డితో పరిశ్రమల కార్మికులకు కనీసం వేతనాలు గురించి గురువారం చర్చించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి బూరుగు మారుతీరావు, కుంటి కృష్ణ, మారుతీ ప్రసాద్, జీకే.రమేష్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం



ఆలయ నిర్మాణ పనులకు కొబ్బరి కాయ కొడుతున్న కార్పొరేటర్

బోడుప్పల్: గౌతమినగర్ కాలనీలో కనకదుర్గ దేవాలయ పనులను గురువారం 13వ డివిజన్ కార్పొరేటర్ దానగల్ల అనిత యాదగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మవారి పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. భక్తులు కూడా తమకు తోచిన ఆర్థిక సాయం చేసి ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఆలయ అధ్యక్షుడు పీజీ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి దుర్గయ్య, కోశాధికారి వెంకటేశ్, సలహాదారులు గఫార్, ఉపాధ్యక్షుడు సారయ్య, నేతలు గోపు రాము, ముత్యాలు, మహేలాల్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా తిరు కల్యాణోత్సవం



అల్వాల్: ఓల్డ్ అల్వాల్‌లోని పురాతన ఆలయమైన శ్రీగుండం బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం తిరు కల్యాణోత్సవం కన్నులపండువగా సాగింది. ఆలయ ధర్మకర్తలు మాధవాచార్యులు, కృష్ణమాచార్యులు సకుటుంబంగా తలంబ్రాలు, పట్టువస్త్రాలు స్వామివారికి సమర్పించారు. అంతకుముందు వేంకటేశ్వర స్వామిని గరుడ వాహనంపై ఊరేగించారు. కార్యక్రమంలో యజ్ఞాచార్యులు సంపత్‌కుమార్ ఆచార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కుక్కల బెడద నివారణకు రూ. 5 లక్షలు మంజూరు

ఘట్‌కేసర్: కుక్కల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సమస్యను పరిష్కరించేందుకు చైర్‌పర్సన్ పావని జంగయ్య అధ్యక్షతన ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పాలకవర్గం గురువారం సమావేశమైంది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. పట్టణంలో పందులు, కోతుల బెడదను నివారించినట్లు కుక్కల బెడదను కూడా నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కుక్కల నియంత్రణ కోసం రూ. 5 లక్షలు కేటాయించేందుకు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారన్నారు. కొండాపూర్‌లోయానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ నిర్మాణం కోసం నిధులు కేటాయించామన్నారు. వైస్ చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

ఘట్‌కేసర్: మండలంలోని ప్రతాపసింగారం గ్రామాభివృద్ధికి సహకరించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని ఆ గ్రామ ప్రతినిధులు గురువారం కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మల్లారెడ్డిని కలిసిన వారిలో సర్పంచ్ శివశంకర్, వార్డు సభ్యులు గోవర్ధన్, సుధాకర్, హంసమ్మ, శ్రీనివాస్ గౌడ్, లలిత సత్యనారాయణ, భార్గవి శివకుమార్ తదితరులున్నారు.

ఫారం అందజేస్తున్న బోడుప్పల్ కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి



దరఖాస్తులను స్వీకరిస్తున్న కార్పొరేటర్ మద్ది యుగేందర్‌రెడ్డి



నాచారంలో దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న నాచారం కాంగ్రెస్ నేతలు



ప్రజాపాలన నిరంతర ప్రక్రియ

మందముల పరమేశ్వర్‌రెడ్డి

మల్లాపూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన నిరంతర ప్రక్రియ అని కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. మల్లాపూర్ వార్డు సమీపంలో ఉన్న ప్రజాపాలన కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో భాగంగా అభయహస్తం కింద ఆరు గ్యారంటీల దరఖాస్తుల తీరును పరిశీలించారు. ప్రజల నుంచి ఏ విధమైన దరఖాస్తు వచ్చినా స్వీకరించాలని అధికారులకు సూచించారు. అన్ని కేంద్రాల్లో దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని అధికారులను కోరారు. కాంగ్రెస్ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేవిధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు నెమలి అనిల్, పీజీ సుదర్శన్, ఉమేష్ గౌడ్, దంతురి రాజుగౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, బాలరాజ్‌గౌడ్, రాజేష్ బెల్లం శ్రీను, సురేష్‌గౌడ్, జోష్, శ్రీనివాస్, కోపెర సాయి, ముజీబ్, మున్ని బేగం, మల్లు, సతీష్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.



మల్లాపూర్‌లో ప్రజాపాలనలో దరఖాస్తులను అందజేస్తున్న పరమేశ్వర్‌రెడ్డి

ప్రజాపాలన కేంద్రాన్ని పరిశీలించిన కమిషనర్

బోడుప్పల్: 18వ డివిజన్ పరిధిలోని హనుమాన్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాన్ని గురువారం బోడుప్పల్ కమిషనర్ జి.వేణుగోపాల్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు గ్యారంటీల పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో 18వ డివిజన్ కార్పొరేటర్ పులకండ్ల హేమలతారెడ్డి, నాయకులు పులకండ్ల జంగారెడ్డి, ప్రమోద్‌కుమార్, రమేష్ కుమార్ పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

మేడిపల్లి: ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్ మద్ది యుగేందర్‌రెడ్డి కోరారు. డివిజన్ పరిధిలోని పలుచోట్ల ఏర్పాటు చేసిన వార్డు సభల్లో ఆయన గురువారం పాల్గొని దరఖాస్తుల స్వీకరణ తీరును పరిశీలించారు.

మరో రెండు రోజుల్లో..

మల్లాపూర్: అభయహస్తం పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నాచారం డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జి.కృష్ణారెడ్డి సూచించారు. మరో రెండు రోజుల్లో దరఖాస్తుల స్వీకరణ ముగిస్తున్నందున అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బాలకృష్ణ, వెంకట్‌రెడ్డి, బాలు, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాముడి కల్యాణ మహోత్సవానికి ఆహ్వానం

మల్లాపూర్: నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ఈ నెల 6వ తేదీన శ్రీత్రిదండి శ్రీమన్నారయణ రామానుజ చిన జీయర్‌స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీతారామ కల్యాణ మహోత్సవానికి హాజరుకావాలని కోరుతూ గురువారం కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి, పార్లమెంటరీ వ్యవహారాల శాఖామంత్రి ప్రహ్లాద్ జోషి, ఎంపీ లక్ష్మణ్‌కు ఉత్సవాల ఆహ్వాన పత్రాన్ని డీపీఎస్ విద్యా సంస్థల చైర్మన్ మల్కా కొమరయ్య అందజేశారు. దాదాపు 15 వేల మంది కల్యాణ మహోత్సవానికి హాజరుకానుండగా దానికి తగ్గట్లు ఏర్పాట్లు చేస్తున్నామని డీపీఎస్ సీఓఓ మల్కా యశస్వి తెలిపారు.



ఆహ్వానం పత్రాన్ని అందజేస్తున్న మల్కా కొమరయ్య, యశస్వీ

మల్కాజిగిరి జిల్లా కోర్టు పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న మల్కాజిగిరి జిల్లా ప్రిన్సిపల్ జడ్జి మధుసూదన్‌రావు

అల్వాల్: చట్టాలను అందరూ గౌరవించాలని మల్కాజిగిరి జిల్లా ప్రిన్సిపల్ జడ్జి మధుసూదన్‌రావు అన్నారు. నేరేడ్‌మెట్‌లో రూ.90 కోట్ల వ్యయంతో నిర్మించనున్న మల్కాజిగిరి జిల్లా కోర్టు శంకుస్థాపన పనులను గురువారం మల్కాజిగిరి జిల్లా ప్రిన్సిపల్ జడ్జి మధుసూదన్‌రావు చేతులమీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి రఘునాథ్‌రెడ్డి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కిరణ్‌కుమార్, ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి పూజ, ఫస్ట్ జూనియర్ జడ్జి అరుణ్‌తేజ్, థర్డ్ జూనియర్ జడ్జి చిరాగ్‌మెహతా, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామచంద్రారెడ్డి, జనరల్ సెక్రటరీ రాజుయాదవ్, వైస్ ప్రెసిడెంట్ కిరిట్‌రెడ్డి పాల్గొన్నారు.

చిలుకానగర్‌లో వార్డు కార్యాలయం ప్రారంభం



చిలుకానగర్ డివిజన్‌లో వార్డు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మేయర్ విజయలక్ష్మీ, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు తదితరులు

ఉప్పల్: ఉప్పల్ సర్కిల్ చిలుకానగర్ డివిజన్ వార్డు కార్యాలయం మొదటి అంతస్తు భవనాన్ని నగర మేయర్ గద్వాల విజయలక్ష్మీ, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి గురువారం ప్రారంభించారు. అంతకుముందు వార్డు కార్యాలయంలో డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్ ముదిరాజ్ స్థానిక నాయకులతో కలిసి సత్యనారాయణ వ్రతం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మీ మాట్లాడుతూ నగర ప్రజలకు సౌకర్యవంతమైన సేవలు అందించడంలో ముందుంటామన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా అధికారులు వెంటనే స్పందించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రభుదాస్, దేవేందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు గంధం జ్యోత్స్న, నాగేశ్వర్‌రావు, పల్లె నర్సింగరావు, కొండల్‌రెడ్డి, జగన్, వీబీ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

అభినందనలు



సుబ్బలక్ష్మిని అభినందిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి: నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోషియేషన్ నగరంలో నిర్వహించిన 10వ రాష్ట్ర పోటీల్లో మల్కాజిగిరికి చెందిన సుబ్బలక్ష్మి ప్రతిభ కనబర్చారు. 200, 400 మీటర్ల పరుగు పందెంలో ఆమె ద్వితీయ స్థానంలో హ్యామర్ ఈవెంట్‌లో ప్రథమ స్థానంలో నిలిచారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆమెను అభినందించారు.

కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ బదిలీ

కుషాయిగూడ: కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను బదిలీ చేస్తూ రాచకొండ సీపీ సుధీర్‌బాబు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆరు నెలల క్రితమే కుషాయిగూడకు బదిలీపై వచ్చిన స్వల్పకాలంలోనే బదిలీ కావడం చర్చనీయాంశంగా మారింది. కొత్త ప్రభుత్వం అధికారంలోకి రావడంతో చేపట్టిన ప్రక్షాళనలో భాగంగానే ఈ బదిలీలు చేపట్టారని భావిస్తున్నారు.

హనుమాన్ నాయక్‌కు ఉత్తమ సేవా అవార్డు



ఉప్పల్: ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఏఎస్ఐ బి.హనుమాన్ నాయక్‌కు నూతన సంవత్సరం సందర్భంగా ఉత్తమ సేవా అవార్డు వరించింది. విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించిన ఆయనకు ఈ సేవా పతకం లభించింది. రిపబ్లిక్ దినోత్సవ వేడుకల్లో ఈ పతకం అందుకోనున్నారు.

వ్యర్థాలు వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

మల్లాపూర్: మల్లాపూర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనం స్థలంలో బండరాళ్లు, చెత్తాచెదారం వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు పీఎస్.స్వామి, ప్రధాన కార్యదర్శి సాంబశివరావు గురువారం ఉప్పల్ తహసీల్దార్, డిప్యూటీ కమిషనర్, ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.

న్యూఇయర్ కేలండర్ ఆవిష్కరణ



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న మేయర్ విజయలక్ష్మీ, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీత తదితరులు

ఉప్పల్: చిలుకానగర్ వార్డు కార్యాలయం ప్రారంభోత్సవానికి హాజరైన నగర మేయర్ విజయలక్ష్మీ, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, దేవాలయ అసోసియేషన్ సభ్యులు గురువారం ధర్మపురి కాలనీ షిరిడీ సాయిబాబా దేవాలయ నూతన సంవత్సర కేలండర్‌ను ఆవిష్కరించారు. అసోసియేషన్ ద్వారా కాలనీ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలను మేయర్ అభినందించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, దేవాలయ అసోసియేషన్ సభ్యులు మధుకర్‌రెడ్డి, వేణుగోపాల్, మాణిక్ ప్రభు, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌జీఆర్‌ఈఏ ఆధ్వర్యంలో..

హబ్సిగూడ: రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్(టీఎస్‌జీఆర్‌ఈఏ) హైదరాబాద్ జిల్లా బ్రాంచ్, హబ్సిగూడ యూనిట్ ఆధ్వర్యంలో రూపొందించిన కేలండర్, డైరీని గురువారం జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. టీఎస్‌జీఆర్‌ఈఏ హైదరాబాద్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ అధ్యక్షులు ఠాకూర్‌ఇందర్ సింగ్, కోశాధికారి పి.రాంచందర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.వరప్రసాద్, హబ్సిగూడ యూనిట్ ప్రధాన కార్యదర్శి టి.రాఘవేందర్‌రెడ్డి, మాధవరెడ్డి, మల్లారెడ్డి, భూపాల్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, భరత్‌సింగ్, కంచర్ల సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కేలండర్, డైరీని ఆవిష్కరిస్తున్న జీహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మీ, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కేలండర్ ఆవిష్కరణ

బోడుప్పల్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర సాంస్కృతిక, పర్యాటక ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి చేతుల మీదుగా ఏవీఆర్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ రూపొందించిన కేలండర్, డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏవీఆర్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత తుప్పత్ ఆనంద్, ఉమాదేవి పాల్గొన్నారు.



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

ఘనంగా దీపోత్సవం

మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్‌లోని లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం ఉదయం ఆలయంలో సుమారు 2,300 దీపాలతో అలంకరించి దీపోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణాచార్యులు, అర్చకులు తులసి రమణాచార్యులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. 14వ తేదీ భోగి రోజు గోదాదేవి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నామని ఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు.





నూతన సంవత్సర శుభాకాంక్షలు



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు



సుధీర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న పీర్జాదిగూడ కాంగ్రెస్ నాయకులు

అల్వాల్: మల్కాజిగిరి బార్ అసోసియేషన్ సభ్యులు గురువారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కోర్టు కాంప్లెక్స్ బిల్డింగ్ కోసం కేటాయించిన స్థలం సమస్యపై వారు ఆయనతో చర్చించారు. మల్కాజిగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోటా రామచందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.రాజుయాదవ్, కోశాధికారి ఆర్.రంజిత, లైబ్రరీ సెక్రటరీ మురళి, కార్యవర్గ సభ్యులు భరత్, సుశాంత్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రిని కలిసిన ఉద్యోగ సంఘాల నాయకులు

తెలంగాణ గెజిటెడ్, తెలంగాణ మున్సిపల్ ఉద్యోగ సంఘాల నాయకులు గురువారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ముందు నుంచి ఉన్న తమకు గత ప్రభుత్వం అన్యాయం చేసిందని, తమకు న్యాయం చేయాలని వారు ఆయనను కోరారు. సంఘాల నాయకులు ఎలూరు శ్రీనివాస్‌రావు, తాజ్ మోహన్‌రెడ్డి, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.



ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగ సంఘాల నాయకులు

శుభాకాంక్షలు

మేడిపల్లి: నూతన సంవత్సరంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకుడు మలిపెద్ది సుధీర్‌రెడ్డిని ఆ పార్టీ పీర్జాదిగూడ నాయకులు ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. దర్గ సుధాకర్‌రెడ్డి, బూక్యా మణిరాం నాయక్, చింతల నర్సింహారెడ్డి, బి.సునీల్, కె.కుమార్, సుక్క జయేందర్, జయరాం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ శ్రీరాముడి అక్షింతల పంపిణీ



మేడిపల్లిలో ఇంటింటికీ శ్రీరామ అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు



నాచారంలో అక్షింతలను పంపిణీ చేస్తూ..

మేడిపల్లి: అయోధ్య శ్రీరామ అక్షింతల పంపిణీ కార్యక్రమం మేడిపల్లిలో వేడుకగా కొనసాగుతోంది. ఈనెల 22న అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠ, నూతన ఆలయ ప్రారంభోత్సవం నేపథ్యంలో శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వామివారి అక్షింతలను అన్ని ప్రాంతాలతో పాటు మేడిపల్లికి సైతం చేరుకున్నాయి. కార్యక్రమంలో బీజేపీ, వీహెచ్‌పీ నాయకులు, శ్రీరామ భక్తులు కలిసి ప్రతి ఇంటికీ అక్షింతలను అందజేస్తున్నారు. పంపిణీలో నాయకులు పంగ మహేందర్, పల్లె బాల్‌రాజ్‌గౌడ్, శ్రీరామ భక్తులు ఉన్నారు.

నాచారంలో గడప గడపకూ..

మల్లాపూర్: నాచారం డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో గురువారం శ్రీరామ పూజిత అక్షింతలను గడపగడపకూ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బస్తీ ప్రముఖ్ రాజు, వినోదరెడ్డి, బీజేపీ నాచారం డివిజన్ అధ్యక్షుడు మల్కా ప్రకాష్, ఆనంద్ కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.